## జానపద కళా రూపాల్లో

# వినాయకుడు

డా॥ చిగిచర్ల కృష్ణారెడ్డి



తెలుగువారి జానపదకళారూపాలు అనేకం. ఈ నాటికి మారుమూల గ్రామాల్లో జానపదులు అత్యంత భక్తితో కొన్ని కళారూపాల్ని ప్రదర్శిస్తున్నారు. ఒక్కొక్క పండుగకు ఒక్కో కళారూపాన్ని ప్రదర్శించటం ఉంది.ముఖ్యంగా ఉగాది నుంచి మళ్ళీ ఉగాది వరకు ప్రతి పండుగను పరిశీలిస్తే ఆయా ప్రదర్శనలు ఉంటాయి. అలాంటి వాటిలో కోలాటం, చెక్క భజన, తప్పెటగుళ్ళు , వీధి . నాటకం,చెంచునాటకం, ఒగ్గుకథ, ప్రదర్శనల్లో వినాయకుడ్ని ఏ విధంగా వేడుకుంటారో పరిశీలిద్దాం.

వినాయకుడ్ని గూర్చి పురాణాల్లో అనేక రకాల పేర్లతో పిలుస్తారు. "గ" అంటే బుద్ధి అని "ణ" అంటే విజ్ఞానం. బుద్ధి, జ్ఞానాల కధిపతి గణపతి అనికూడా అంటారు.

దుష్టుల్ని శిక్షించేవాడు వినాయకుడు, విఘ్నాలకు రాజు, ప్రమదాది గణాలకు నాయకుడు. అందుకోనం ఏ పని చేయాలన్నా ఏ కళారూపం మొదలు పెట్టాలన్నా వినాయకుడ్ని ప్రార్థించాల్సిందే. అలా వినాయకుడ్ని ప్రార్థిస్తే ఎలాంటి విఘ్నాలు లేకుండా కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుందని నమ్మకం.

కోలాటం తెలుగువారందరికీ తెలిసిన కళారూపం. దీన్ని ప్రాచీన దండనార్తమని, దండలాస్యమని అనేవాళ్ళు. 'కోల' అంటే కర్ర,దండము అంటారు. ఉగాది, శ్రీరామనవమి, వనభోజనాలు, జాతర్లు, తిరునాళ్ళలో ప్రదర్శిస్తారు. మొదటిగా వేసే కోపు ప్రార్థనా కోపు లేదా గణనాయకుని కోపు, తాలుపు కట్టి అని కూడా అంటారు.

ఎత్తుగడ - తయ్యతద్దిమితా -
గానన్నాయీ కాయిశ్వరి గానన్నాయికా ॥గా॥
రాజామూర్తి మువ్వలింగా గానన్నాయకా
'యిద్దినాదె బుద్ధినీదె గానన్నాయికా
యిగ్గనేశ్వరుడందురుసామి గానన్నాయికా ॥గా॥

సదువు నీదె సాము నీదె గానన్నాయిక
సారస్వతి నీకు దండము
గానన్నాయిక ॥గా॥
బాపని వారు మిమ్ము గొలువ
గానన్నా యిక
బెమ్మదేవుడందురుసామి
గానన్నాయిక ॥గా॥
కోమటి వారు మిమ్ము
గొలువగా నన్నాయిక
కోటిలాచ మందురు సామి
గానన్నాయిక ॥గా॥
యేనిగి పుట్టె యేనిగి రూపే గానన్నాయిక
నక్కవాల సిమ్మము సామి
గానన్నాయిక ॥గా॥

సెలకట్టె - తాళం మార్పు
శివశివ మూర్తివి గననాత
నువు శివుని కుమారుడవు గననాత
యిద్దినీదె బుద్ధినీదె - గననాత
నిన్ను యిగ్గినేశ్వరుడందురు సామి గననాత ॥శి॥

శ్రీరామనవమి పర్వదినాన చెక్కభజన, రామాలయం దగ్గర ప్రదర్శిస్తారు. రాంభజన, హరిభజన, పండరీభజన మొ॥ చెక్కభజనల్లో ఆది అడుగు లో విఘ్నేశ్వరుడ్ని యిలా ప్రార్థిస్తారు.

యిందురా గననాయక వందనం బదిగీ దేవా
యిప్పపూవల తోడా నిన్ను పూజ చేతుమురో దేవా
మల్లె పూవలతోడా నిన్ను పూజ చేతుమురో దేవా
పత్రి పుష్పముతోడా నిన్ను పూజచేతుమురో దేవా.

తప్పెటగుళ్ళు అనే కళారూపం శ్రీకృష్ణాష్టమి రోజున ప్రదర్శిస్తారు. ఈ కళారూపం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో ప్రదర్శిస్తారు. గుండి తప్పెట్లు అనిపేరు. గుండెపై (ఎద) చిన్న తప్పెటను కట్టుకొని రెండు చేతులతో లయాత్మకంగా కొడుతూ శ్రీకృష్ణునిపై అనేక పాటలు పాడతారు. మొదటగా గణనాధుడ్ని ఇలా వేడుకుంటారు.

యేకదంతము సామి గననాత
నిన్ను ఈవేళ పూజింతు గననాత
గరిక పూసల తోను గననాత
గన్నేరు పువ్వుల గననాత
గంధమచ్చింతాలు గననాత
సానమీదగందాలు గననాత
గురివెడు వడపొప్పు గననాత
గననాత నీ పూజ
గనముగ చేతూము
మునినాత నీ పూజ
ముందుగా చేతూము
యీవేల నీపూజ యిమ్ముగా చేతూము

జానపద నాటకాల్లో బయలాట, బయలన్నాటకం, చెంచునాటకం, వీధినాటకం, యక్షగానం, యానాది భాగవతం నక్కలభాగవతం, తూర్పు భాగవతం, చిందుభాగవతం, జేగంట భాగవతం అనే పేర్లతో రాష్ట్రమంతటా ప్రదర్శిస్తున్నారు.అన్నింటిలోనూ తాళాలు, మద్దెల, హార్మోనియం ఉపయోగిస్తారు. మొదట విఘ్నేశ్వరున్ని వేడుకుంటారు. మంగళం పాటతో నిలిపివేస్తారు.

చిత్తూరు జిల్లాలోని కుప్పంలో

నెం. 1 క్వాలిటీ ఫొటోలకు...
**ఎవరెస్ట్ స్టూడియో**
బుట్టాయిపేట, మచిలీపట్నం
ఫోన్ : 21095
కుమార్ విజయ్